

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి


ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

శనివారం 8 జూన్ 2024 పేజీలు 8


## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,జూన్7: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. పదవీ విరమణకు 3 ఏండ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో రేపట్నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ జరగనుంది.




## సంక్షేమ ఫలాలకు ఎదురుచూపులు

నిజామాబాద్ జూన్ 7 : లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజాపాలనపై అధికారులు దృష్టి మళ్లిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఆంక్షల మేరకు అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. కనీసం ప్రజల సమస్యలు వినేందుకు కూడా అధికారులకు వెసలుబాటు లేకుండా పోయింది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 6 నుంచి కోడ్ ఎత్తివేయడంతో ప్రజలు, అధికారులు పీల్చుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ మార్చి 8న షెడ్యూల్ విడుదల చేయగా, అదే రోజు నుంచి కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికలు ముగియడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇక అభివృద్ధిపై దృష్టి సారించనున్నారు. ప్రజల సమస్యలు వినేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజావాణి' సోమవారం నుంచి నిర్వహించనున్నారు. ఇంతకాలం సమస్యలతో సతమతమైన ప్రజానీకానికి ఇకమీదట తమ సమస్యలు వినేవారు అందుబాటులోకి రానున్నారు.

3 లో..

## నేటినుంచి మృగశిర కార్తె

### చేపమందు పంపిణీకి ఏర్పాట్లు



**హైదరాబాద్,జూన్7:** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మృగశిర కార్తెను పురస్కరించుకుని శని,ఆదివారాల్లో రెండ్రోజుల పాటుచేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను అధికారులు తగిన ఏర్పాట్లు చేసారు. మత్స్యశాఖ అవసరమైన చేప పిల్లలను సమకూరుస్తుండగా, దూర ప్రాంతం నుంచి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ అదనంగా 130 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. చేప ప్రసాదం కోసం నగరానికి వచ్చేవారు ఇబ్బందులు పడకుండా వివిధ ప్రాంతాల నుంచి నేరుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు బస్సులు నడుపుతోంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఈసీఐఎల్, ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, దిల్‌సుఖ్‌నగర్, ఎన్జీవోస్ కాలనీ, మిథాని, ఉప్పల్, చార్మినార్, గోల్కొండ, రాంనగర్, రాజేంద్రనగర్, రిసాల బజార్, పటాన్‌చెరు, జీడిమెట్ల, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి నుంచి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి.

# దళితులంటే అంత చులకనా

### దళితుల కు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాన్ని వేరే చోటుకు మార్చిన భీంగల్ సిడిపిఓ

### తమ అంగన్వాడి కేంద్రాన్ని మా కాలనీలోనే యధావిధిగా నడపాలి



**సిరికొండ జూన్ 7 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** దళితులంటే అంత చులకన మేము సమాజంలో మనుశులము కాదా అని రాళ్ల రామడుగు గ్రామ దళితులు భీంగల్ సిడిపిఓ స్వర్ణలత కు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తాళ్ల రామడుగు దళిత వాడనుండి రాజన్న పల్లి వడ్డెర కాలనీకి 2.5 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలంటే గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు అంత దూరం నడుచుకుంటూ వెళ్లి అంగన్వాడి కేంద్రంలో పాలు పౌష్టికాహారం గుడ్లు తీసుకొని రావడం చాలా ఇబ్బందిగా ఉందని, గతంలో అంగన్వాడి కేంద్రం మా గ్రామంలోని దళితవాడలోనే ఉండేదని ఇప్పుడు మమ్మల్ని చిన్నచూపు చూస్తూ వడ్డెర కాలనీకి చెందిన అంగన్వాడీ కేంద్రానికి మా స్ట్రేంత్ ను అప్పజెప్పడం మమ్మల్ని అవమానించినట్లేనని, అంగన్వాడి సూపర్వైజర్ ప్రియదర్శిని ఆ గ్రామంలోని దళితులను చిన్నచూపు చూస్తున్నారని, ఇకనైనా స్వర్ణలత మేడం కళ్ళు తెరిచి దళితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులింటి రంజిత్, సురేష్, దర్శనం రంజిత్, సతీష్ ,20 మంది గ్రామ యువకులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలో పైసలే లేవు అభివృద్ధికి దూరమైన గ్రామాలు

### నిమిత్తం మాత్రంగా ప్రత్యేక అధికారులు - విధులకు దూరమైన పారిశుద్ధ కార్మికులు

### వడ్డీలకు సరిపోతున్న కార్యదర్శులు




**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 :** గ్రామస్థాయిలోని ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు గ్రామపంచాయతీలో పైసలు లేకపోవడంతో, గ్రామపంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి. రెంజల్ మండలంలోని 17 గ్రామపంచాయతీలు అందులో పెద్ద గ్రామ పంచాయతీలు రెంజల్, నీలా, సాటపూర్, తాడి బిలోలి, దూపల్లి, గత ప్రభుత్వ హాయంలో నూతనంగా నిర్మితమైనటువంటి కిషన్ తండా, దండిగుట్ట, వీరన్నగుట్ట తండా, అంబేద్కర్ నగర్ మౌలాలి తండా, పేపర్ మిల్, గ్రామపంచాయతీ తో పాటు కందకుర్తి, బోర్గం, వీరన్న గుట్ట, బాగేపల్లి ,కూనేపల్లి, కల్యాపూర్, గ్రామపంచాయతీలు రోజురోజుకు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయి. పంచాయతీ అభివృద్ధికి పైసలు లేకపోవడంతో, గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంలో పంచాయతీ కార్యదర్శులు విఫలమవుతున్నారు. రాష్ట్ర- జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మాత్రం గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్థాయి కార్యదర్శులను ఆదేశించడమే కానీ నిధులు కేటాయికించకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఆరు నెలల నుండి గ్రామ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న వారు విధులు నిర్వహించడమే కానీ, నిధులు లేకపోవడంతో, రాకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో అధికారులు ఉంటున్నారు. 15వ ఆర్థిక సంవత్సరం నిధులు కూడా గత ఆరు నెలల నుండి పంచాయతీలకు కేటాయించకపోవడం, ఎస్ఎఫ్ సి నిధులు సుమారు సంవత్సరంకుపైగా కాలం పాటు గడుస్తున్న ఇప్పటికి నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామపంచాయతీలో అస్తవ్యస్తంగా మారాయి. ఇంటి పన్నులు వసూలు చేస్తేనే, గ్రామపంచాయతీలో కార్యక్రమాలకు తూతూమంత్రంగా నిర్వహించడం జరుగుతోంది. నిమిత్తమాత్రంగా ప్రత్యేక అధికారులుసర్పంచ్ల పదవీకాలం ముగిసిన నాటినుండి నేటి వరకు గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న, గ్రామ అభివృద్ధికి నిధులు రాకపోవడంతో నిమిత్తమాత్రంగానే విధులు నిర్వహించడం జరుగుతుంది. ఉన్నత అధికారులకు చెప్పిన లాభం లేకుండా పోతుంది. విధులకు దూరమైన పారిశుద్ధ కార్మికులు: గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు వసూలు చేస్తూ పారిశుద్ధ కార్మికులతో పని చేపిస్తూ కాలాన్నిఎలా తీసిన, కార్మికులకు గత రెండు మూడు నెలల నుండి వేతనాలను చెల్లించలేని పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు ఉండడంతో పారిశుద్ధ కార్మికులు విధులకు దూరమవుతున్నారు. వడ్డీలు మోయలేకపోతున్న పంచాయతీ కార్యదర్శులు: ఉన్నత అధికారుల ఆదేశాలను అనుసరించి గ్రామ పంచాయతీల అభివృద్ధి చేసేందుకై పంచాయతీ కార్యదర్శులు వారి నెలసరి జీతంతో పాటు బయట వారి దగ్గర బాకీలు తీసుకువచ్చి పనులను చేస్తున్నప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో, కార్యదర్శులకు వడ్డీ భారం రోజురోజుకు పెరిగిపోతుంది. దేశం అభివృద్ధి జరగాలంటే గ్రామాలే పట్టుకొమ్మలని చెప్పడమే కానీ, అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామపంచాయతీలు రోజురోజుకు అధ్వానంగా దీన పరిస్థితిలోకి చేరుకుంటున్నాయి. గ్రామ పంచాయతీలకు నిధులు లేక, పారిశుద్ధ కార్మికులు విధులకు రాక, గ్రామ ప్రత్యేకాధికారుల పాలన ఉండడంతో పంచాయతీ కార్యదర్శుల పైనే రోజు రోజుకు భారమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర- జిల్లా స్థాయి ఉన్నత అధికారులు నిధులను మంజూరు చేయించి గ్రామపంచాయతీలు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరుతున్నారు. మండలంలోని గ్రామపంచాయతీలో ఎక్కడ చూసినా అభివృద్ధి లేకపోవడంతో, అదే తీరు కనిపించడంతో ప్రజలు కూడా పంచాయతీ కార్యాలయాలు అంటేనే విసిగెత్తిపోతున్నారు.

## పాఠశాలలో అంగన్వాడి విద్యార్థుల చేరిక



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 07 :** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనురాధ సమక్షంలో చేర్పించినట్లు అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. శుక్రవారం ప్రైమరీ పాఠశాలలో ఐదు సంవత్సరాలు పైబడినటువంటి అంగన్వాడి విద్యార్థులను పాఠశాలలో ఇచ్చినట్లు అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ లు తెలిపారు. గ్రామంలోని 5 అంగన్వాడీ కేంద్రాల్లోని ఐదు సంవత్సరాలు దాటిన ఆరుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నారులకు పోషక ఆహారాలను తప్పనిసరిగా అందించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 07 :** అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ప్రతిరోజు పోషకారాన్ని అందిస్తూ వారి యొక్క ఎదుగుదలకు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కల్లాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో ఆమె తనిఖీ చేశారు. అంగన్వాడిలోని చిన్నారులకు ప్రతిరోజు ప్రభుత్వ అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందిస్తూ, బరువు కొలతలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటువంటి చిన్నారులను ఐదు సంవత్సరాలకు పైబడిన వారిని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని, వారికి ఉచితంగా విద్య సంబంధించిన సదుపాయాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు ఉన్నారు.


## నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు





**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 07:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అధి,కారులు హెచ్చరిం చారు. అనుమతి లేని విత్తనాలు,ప్రభుత్వ నిషేధిత రసాయన మందుల అమ్మకాలు జరిపితే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. మండల కేంద్రంలోని పలు షాపుల్లో, విత్తనాలు,ఎరువులు,పురుగులమందుల దుకాణాలను శుక్రవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో విత్తన ప్యాకెట్లు,ఎరువుల నిల్వలు,స్టాక్ రిజిస్టర్లను,ఎక్పైయిరి తేదీలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆమోదిత విత్తనాలను అమ్మలని,రైతులకు పూర్తి వివరాలతో కూడిన రశీదు ఇవ్వాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు,పురుగుల మందులు విక్రయించవద్దన్నరు. దుకాణం ఎదుట స్టాక్,ధరలు,విత్తనాల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మకాలు రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షబ్బీర్,వ్యవసాయ అధికారి పద్మ,ఎస్ఐ సుధీర్ రావు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి ఆలయంలో ఘనంగా పూజలు



**కోటగిరి, జూన్ 7, ప్రజా జ్యోతి.** కోటగిరి సందర్భంగా దేవాంగుల సంఘం ఆధ్వర్యంలో అమావాస్య రోజు రాత్రి శ్రీ రామలింగాల వద్ద భజనలతో వెళ్లి శివాలయం వద్ద కళ్యాణ మహోత్సవం జరిపి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శుక్రవారం రోజు పాడ్యమి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మహోత్సవానికి గాండ్ల శేఖర్ , తేల రవి, దాతల ఆధ్వర్యంలో దేవాంగ కుల సంఘం తరపున పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు కోటగిరి శ్రీ చాముండేశ్వరి ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది ఆదిపరాశక్తి అయిన అమ్మవారిని గ్రామస్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాంగ కుల సంఘ సభ్యులు విష్ణు, బ్రహ్మం, వడ్డే గంగారాం, వడ్డే దత్తు, వడ్డే నర్సింలు, వడ్డే ప్రవీణ్, డాబా నాగభూషణం, డాబా రమేష్, గార్ల శేఖర్, గ్రామంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తరలిస్తున్న ఎరువులను పట్టుకున్న అధికారి




**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 07 :** రెంజల్ ప్రాథమిక సహకార సంఘం లోని ఫర్టిలైజర్ సీట్ చేసి కేసు నమోదు చేసిన ఎరువులను తరలిస్తున్న వాటిని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి పట్టుకున్నారు. వివరాలకు వెళ్తే సొసైటీ పరిధిలో మూడు చోట్ల ఉన్నటువంటి ఎరువులను ఒకే గోదాముకు తరలిస్తున్న డీసీఎంను వ్యవసాయ అధికారి పట్టుకొని, పోలీస్ స్టేషన్కు డీసీఎం ను తరలించారు. కేసు నమోదు చేసి చీజ్ చేసిన ఎరువులను కార్యదర్శి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నడని సమాచారం తెలియడంతో తాడిపిలోని శివారులో పట్టుకున్నట్లు వ్యవసాధికా తెలిపారు. డీసీఎం వ్యానును మరియు ఎరువులను పోలీస్ స్టేషన్కు తరలించి పోలీసులకు అప్పగించినట్లు వ్యవసాయ అధికారిక పేర్కొన్నారు.

## ఆస్తిపన్ను మదింపు..వాటర్ బిల్లులపై నజర్

### ఆదాయాన్ని సమకూర్చేందుకు జిహెచ్ఎంసి కసరత్తు

**హైదరాబాద్,జూన్7:** ఆస్తులు, భవనాల సమగ్ర సర్వే చేయాలని జిహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తి, నీరు, ఇతర పన్నులను సంబంధించి సమర్థవంతంగా రికవరీ చేయడానికి.. డిఫాల్టర్లను మెరుగ్గా ట్రాకింగ్ చేయడానికి జీఐఎస్ ఆధారిత సర్వేకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్లో భాగంగా.., ప్రతీ ఎ÷-లాట్, భవనం యొక్క సరిహద్దులను తెలుసుకోవడానికి సిటిజన్ సెంట్రిక్ సర్వీస్ తో ఉపగ్రహ డేటా, డ్రోన్ లను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు అధికారులు. ఈ సంధర్భంగా ఆస్తులను తక్కువ అంచనా వేయడం, పన్నులు ఎగవేస్తున్న వారిపై నిఘా ఉంచేందుకు జిఐఎస్ సర్వే సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.ఈ పనిని నియో జియో ఏజెన్సీకి రెండేళ్ళ పాటు భాధ్యతలు జిహెచ్ఎంసీ అప్పగించింది. ఈ సర్వేలో ఏడాదిన్నరలో ఏకంగా 20 లక్షల భవనాలను సర్వే చేసేలా ఏజెన్సీ కి టా÷-గ్గ్ం÷ట్?పెట్టనున్నట్లు సమాచారం.

## సంక్షేమ ఫలాలకు (మొదటిపేజీ తరువాయి)




ఎన్నికల ఆంక్షలు తొలగిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగమైన గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రారంభం కానుంది. పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడతోపాటు రూ. 500లకు సబ్సిడీ గ్యాస్ అమలు చేయాల్సి ఉంది. ఈ పథకం కింద జిల్లాలో 2.13 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అర్హుల్లో అనేకమందికి పథకం అమలు కాకపోవడంతో మళ్లీ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. త్వరలోనే గృహజ్యోతి పథకం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట సాయం పెట్టుబడి అందజేయనుంది. వానాకాలం సీజన్లో పథకం కింద ఎకరాకు రూ.7500 సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సీజన్ ఇప్పటికే ప్రారంభమైనందున రైతులు వేచి చూస్తున్నారు. పథకం అమలైతే రైతులకు పంట సాయం అందడంతోపాటు కౌలు రైతులకు, రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున అందించాల్సి ఉంది. అయితే పథకం అమలుపై ఇంకా స్పష్టత రానందున ఈ సీజన్కు పంటసాయం అందుతుందో లేదో తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఒకవేళ పథకం ప్రారంభిస్తే జిల్లాలోని సుమారు లక్షా 50వేల మంది రైతులు, సుమారు 10వేల మంది కౌలు రైతులకు మేలు చేకూరే అవకాశం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లులేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా సొంత స్థలం ఉండి, ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా జిల్లాలో 2లక్షల 10వేల 206 దరఖాస్తులు వచ్చాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం విఫలం కావడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. అర్హులకు పథకం అందకపోగా, అనర్హులకు ఇళ్లు ఇచ్చారనే అపవాదులు ఉన్నాయి. పైగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో డబుల్ ఇళ్లపై ఆశలు వదిలేసుకున్న అర్హులకు ఇందిరమ్మ పథకం మళ్లీ కొత్త ఆశలు చిగురింప జేస్తోంది. అయితే ఇందిరమ్మ పథకం కోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించినందున అర్హులను గుర్తించి, వీలైనంత త్వరలో పథకం అమలు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థులు సకాలంలో

# పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి



మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 7: గ్రూప్ 1 ప్రిలి మినరీ పరీక్ష ఈనెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని కలె క్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లను టీజీపీఎస్సీ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చ న్నారు. ఉదయ 9 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు.

10 గంటలు దాటిన తర్వాత కేంద్రాల్లోకి అను మతి ఉండదన్నారు. పరీక్ష కేంద్రాలను ముందుగానే అభ్యర్థులు నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో 9.30 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభి స్తారన్నారు. బయోమెట్రిక్ తీసుకునేందుకు అభ్య ర్థుల వేళ్లపై మెహందీ, టాటూస్, ఇతరత్రా ఉండరాదని తెలిపారు. బూట్లు, మొబైల్ఫోన్లు, నోట్స్, జువెల్లరీ తదితర ఉపకరణాలకు అనుమతి ఉండద న్నారు. జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9,384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి, సహాయానికి ప్రత్యేక హెల్ప్లైన్ నెంబర్ 08736-250500 ఏర్పాటు చేశామని తెలిపారు.తాండూర్ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని దుర్గం మమత ఇంటర్ ఫలితాల్లో 979 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించగా శు క్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ బదా వత్ సంతోష్ విద్యార్థిని అభినందించారు. శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. మున్ముం దు కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచిం చారు. డీఈవో యాదయ్య, కళాశాల ప్రత్యేకాధికారి సుమనచైతన్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.